క్లుప్తంగా

17న బనదేశ్వరస్వామి రథోత్సవం

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రానికి సమీపంలోని కర్ణాటక రాష్ట్రం కాలబెలగుంది క్షేత్రంలో కొలువుదీరిన బనదేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

డిప్యూటీ సీఎంను కలిసిన 'పేట' వాసి



నారాయణపేట రూరల్: మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెందిన వ్యాపారి బాలవర్ధన్, లావణ్య దంపతులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిశారు. మంగళవారం తిరమల దర్శనానికి వెళ్లిన వీరికి ఆయన అక్కడ కనిపించడంతో కలిసి మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల ఫలితాలు, సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఊట్కూరు: మండల కేంద్రంలోని ఇటీవల కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో మృతి చెందిన పార్ల రషీద్ కుటుంబానికి మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్, మోహన్ రెడ్డి, శంకర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మరికల్: మక్తల్‌లోని మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. అలాగే భవిష్యత్‌లో ఇథనాల్ కంపెనీ నుంచి వచ్చే ముప్పు నుంచి తమ గ్రామాలను కాపాడాలని బాధిత గ్రామాల ప్రజలు మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్, చెన్నయ్య, ఆంజనేయులు, రఘు, మొగులయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర స్వామి జాతర

ధన్వాడ: మండలంలోని యంనోనిపల్లిలోని ఉమామహేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. మంగళవారం అర్చకులు స్వామివారికి జలాభిషేకం, మంగళగౌరి బోనాలు, అగ్నిగుండం, అన్నదానం, రెట్టపట్ల కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ భారతిసచిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరహరి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, సీఈఓ వెంకట్రాములు, నాగేశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, వెంకటయ్య, నారాయణపాల్గొన్నారు

భక్తులకు అన్నదానం

మద్దూరు: మండలంలోని అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ నాయకుడు సలీం అయ్యప్ప స్వాములకు మంగళవారం అన్నదానం చేశారు. అంతకుముందు గురుస్వాములు శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, శ్రీనివాస్, తిరుపతి, వెంకట్‌రాములుగౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు చేశారు. ఆయా గ్రామాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

ఊట్కూరు: మండలంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి పడిపూజను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, అష్టోత్తరం, పడిపూజ, మహామంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి భగవంతు, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, గొల్ల విజయ్‌కుమార్, భక్తులు రఘువీర్, భానుచందర్, శంకర్, తమ్మిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

మక్తల్: జాతీయస్థాయి షూటింగ్‌బాల్‌పోటీలకు మక్తల్‌కు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు విశ్రాంతి పీఈటీ గోపాలం మంగళవారం తెలిపారు. నవంబర్ నెల 5, 6 తేదీల్లో మహబూబ్‌బాద్ తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ షూటింగ్‌బాల్ క్రీడల్లో మక్తల్‌కు చెందిన విద్యార్థులు జస్వంత్, రంజిత్‌కుమార్, మధుప్రియ, పావని క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడకారులు ఈ నెల 26 నుంచి 29వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలో పాల్గొనున్నారు. అనంతరం క్రీడాకారులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానం చేశారు. పీఈటీలు రమేష్‌కుమార్, అంబ్రేస్, రాఘవేందర్, సర్పంచ్ అశోక్‌గౌడ్, న్యాయవాది దత్తత్రేయ, నాగరాజు, ఓబులేస్ అయ్యప్ప పాల్గొన్నారు.

పదో విడతకు ఏర్పాట్లు

- లక్ష్యం 3.60లక్షల మొక్కలు
- 30 నర్సరీల్లో పెంపకం
- బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి
- మొలకెత్తుతున్న దశలో నర్సరీలు
- కనిపించని టేకు మొక్కలు
- ఈకేవైసీ పెండింగ్‌తో అందని కూలీల డబ్బులు



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

దామరగిద్ద: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం పదోవిడత కార్యక్రమానికి అవసరమైన మొక్కలను పెంచేందుకు నర్సరీలను సిద్ధం చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వన్‌విలేజ్ వన్‌నర్సరీ పేరుతో ప్రతి గ్రామంలో మొక్కల పెంపకానికి నర్సరీలను పెంచుతున్నారు. మండలంలోని మొత్తం 30గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల విస్తీర్ణం జనాభా, మొక్కల నాటేందుకు గల స్థలసదుపాయానికి అనుగుణంగా మొక్కల సంఖ్యను నిర్ధారించి పెంచుతున్నారు.

లక్ష్యం 3.60 లక్షల మొక్కలు

మండలంలోని అన్నిగ్రామ పంచాయతీల్లో 30 నర్సరీల్లో 3.60 లక్షల మొక్కలను పెంచేందుకు అధికారులు లక్ష్యం నిర్దేశించారు. ఆయా నర్సరీల నిర్వాహణకు మొక్కల సామర్థ్యాన్ని బట్టి నిధులను కెటాయిస్తున్నారు. ఇప్పటికే సీడ్ ట్రీట్‌మెంట్ చేపట్టి, ఎస్ఎస్‌పీ వంటి డీకంపోజ్ ఎరువులతో సారవంతమైన మట్టితో బ్యాగ్ ఫిల్లింగ్ చేపట్టి విత్తనాలను విత్తారు. వనసేవక్‌లతోపాటు బ్యాగ్ ఫిల్లింగ్ తదితర పనులు చేపట్టిన కూలీలకు బిల్లులు మంజూరైనా పోస్టాఫీస్‌లో ఈకేవైసీ అప్‌డేట్ పెండింగ్ కారణంగా కూలీలు కాలంలో పొందలేక పోతున్నారు.



చాకలోన్‌పల్లి నర్సరీ

కనిపించని టేకు మొక్కలు

బండ్ ప్లాంటేషన్ కింద రైతులు తమ పంట పొలాల గట్లపై మొక్కలను పెంచేందుకు అనువైన టేకు మొక్కల పెంపకం ఈ ఏడాది నర్సరీల్లో కనిపించడం లేదు. హోంస్టేడ్, ఎవెన్యు ప్లాంటేషన్‌కు సంబంధించి జామ, నిమ్మ, దానిమ్మ, ఉసిరి, వంటి పండ్ల మొక్కలతోపాటు చింత, కానుగ, మునగ, సుబాబుల్, గుల్‌మోర్ వంటి మొక్కలను పెంచుతున్నారు. అధికారులు మాత్రం స్టంప్స్ కొనుగోలు చేసి టేకు మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేస్తున్నారు.

నర్సరీల ఏర్పాటుకు చర్యలు

మండలంలో అన్ని నర్సరీల్లో నిర్దేశించిన మొక్కలను పెంచి వాటిని సంరక్షించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాలతో మొత్తం 3.60లక్షల మొక్కల పెంపకాన్ని నిర్దేశించాం. ప్రస్తుతం జర్మినేషన్ దశలో ఉన్నాయి. టేకు మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ పంచాయతీలు నర్సరీలను నిర్వహిస్తున్నాయి. వారికి అందాల్సిన బిల్లులు ఈజీఎస్ ద్వారా అందిస్తాం.

– శ్రీధర్, ఎంపీడీఓ దామరగిద్ద

మెరుగైన వైద్యసేవలకు తొలి ప్రాధాన్యం



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట రూరల్: నియోజకవర్గంలోని ప్రజలకు వందశాతం మెరుగైన వైద్య సేవలను అందించడమే తన తొలి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. మండలంలోని జాజాపూర్‌లో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.. వృత్తి రీత్యా తాను డాక్టర్ కావడంతో వైద్య రంగంపై పూర్తి అవగాహన ఉందని, ఆరోగ్యకరమైన నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా సోనియా జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేసిన రెండు గ్యారెంటీలలో ఆరోగ్యశ్రీ సేవలు రూ.10లక్షలకు పెంచడం ఎంతో మంది బీద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రయోజనం కానుందన్నారు. గ్రామాల వారిగా సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో అన్ని పూర్తిచేస్తానని చెప్పారు. అలాగే మెట్టుగడ్డ ఆంజనేయస్వామితోపాటు మండలంలోని ఆయాగ్రామాల ఆలయాల్లో మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిదంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బండివేణుగోపాల్, సుధాకర్, కౌన్సిలర్ సలీం, మహేష్, కోట్ల జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ సుగంధమ్మ, ఎంపీటీసీ శేఖర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సౌభాగ్యలక్ష్మి, నర్సింగ్‌రావు, ఎంపీడీఓ వెంకటయ్య, శృతి, శ్రీనివాస్, లక్ష్మిదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాబార్డు అధికారుల పరిశీలన



మరికల్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సర్వేనంబర్ 1లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం నాబార్డు మేనేజర్ అఖిల్ పరిశీలించారు. నాలుగేళ్ల కిందట ఇక్కడున్న 30 గుంటల ప్రభుత్వ స్థలంలో రైతుబజార్ నిర్మాణానికి అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని అఖిలపక్షం నాయకులు ఆయనకు వివరించారు. పలుకుబడి ఉన్న కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని.. ఇక్కడే రైతుబజార్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ శివకుమార్, రాజేష్, వేణు, గోపాల్, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల నిరసన

మాగనూర్: మండలంలోని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మహిళలకు ఉచితబస్సు ప్రయాణ పథకాన్ని నిరసిస్తూ మంగళవారం మండల ఆటోడ్రైవర్లు స్థానిక బస్టాండ్ చౌరస్తాలో నిసరన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజప్పగౌడ్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్ట్ ఆధారిత వాహనాలపై ఆధారపడి బతుకు బండిని లాగుతున్న డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందని వాపోయారు. కాంగ్రెస్ ఆటోరంగ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దండు బస్వరాజ్, సతీష్, వాబయ్య, విరేష్, నర్సింహులు, రవియాదవ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



నారాయణపేట రూరల్: ఎస్‌జీఎఫ్ అండర్–14వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం కనకప్ప తెలిపారు. మద్దూర్ మండలం నిడ్జింతలో నిర్వహించిన ఉమ్మడిజిల్లా పోటీల్లో పాల్గొని ముగ్గురు చిన్నారులు చక్కటి ప్రతిభ కనబరిచారన్నారు. మానస, అఖిల్, ఆదిత్యలు రాష్ట్ర స్థాయికి వెళ్లనున్నట్లు చెప్పారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో ఆయా విద్యార్థులను అభినందించారు. భానుప్రకాష్, నిర్మల, శిరీష, విజయ్, మధుసూదన్‌రావు, సురేఖ పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



నర్వ పిల్లలను బడిలో చేర్పించాలని సూచిస్తున్న సీఆర్పీలు



కృష్ణాలో..

నర్వ: బడిఈడు పిల్లలను తప్పకుండా బడిలో చేర్పించాలని సీఆర్పీ నర్సింహులు అన్నారు. మంగళవారం మండలంలోని ఇటుకబట్టీ వద్ద పనిచేస్తున్న గద్వాల జిల్లాకు చెందిన కుటుంబంలోని పిల్లల వివరాలను సేకరించారు. వీరిలో ఇద్దరు బడిఈడు పిల్లలను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి విద్యాభ్యాసం చేయాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందించారు. బడిఈడు పిల్లల సర్వే చేపట్టి వారిని గుర్తించి పాఠశాలలో చేర్పిస్తామన్నారు. ఆయనతోపాటు సిబ్బంది తదితరులున్నారు.

కృష్ణా: బడిఈడు పిల్లలను తప్పకుండా బడిలో చేర్పించాలని సీఆర్పీ అమీన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని హిందుపూర్‌లో బడిఈడు పిల్లలను గుర్తించేందుకు గాను ఉపాధ్యాయులు సర్వే నిర్వహించారు. గ్రామంలో ఏడుగురు బడిఈడు పిల్లలను గుర్తించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ అమీన్‌రెడ్డి, రమేష్, ఎంఐఎస్ నరేష్‌గౌడ్, ఐఆర్‌పీ నాగేష్, పాఠశాల హెచ్ఎం మహ్మద్ అమీర్, అంగన్‌వాడీ కార్యకర్తలు మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని సీఆర్‌పీ మహిపాల్ ఉపాధ్యాయుడు శశిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లోకూర్తిలో బడీడు పిల్లల గుర్తింపు సర్వే చేపట్టారు. ఈ మేరకు బడిమానిన 3వ తరగతి శ్రీహస్, భా గ్యమ్మ ఆరోతరగతి, సాయికిరణ్ తమ్మిదో తరగతి విద్యార్థులను గుర్తించారు. వారి తల్లిదండ్రులకు విద్యాహక్కుపై అవగాహన కల్పించి బడికెళ్లే దశలో పిల్లలను పనులకు పంపించొద్దని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ధన్వాడలో సమ్మెలోపాల్గొన్న తపాలా ఉద్యోగులు

ధన్వాడ: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని పోస్టాఫీసు ఆవరణలో సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... 8గంటల పని, పెన్షన్‌తో సహా అన్నిప్రయోజనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్స్‌రెన్స్ రూ. 5లక్షలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రాంలింగారెడ్డి, రాజేందర్‌గౌడ్, కృష్ణనాయక్, రేఖ, భరత్, చంద్రశేఖర్, వంశీకృష్ణ, ఉమదేవి, బాల్‌చందర్, రవితేజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: గ్రామీణతపాల ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తపాల కార్యాలయం వద్ద మంగళవారం సిబ్బంది సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు హరిసర్వోత్తమరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తపాల ఉద్యోగులను గుర్తించాలని, సిబ్బందికి గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాట్యువిటీ రూ. 5 లక్షలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది రాజు, జ్యోతి, నర్సింహులు, స్వాతి, సునిత, ఆస్మా, సిద్దార్థ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరిలో జ్ఞాన దీపాలు వెలిగిద్దాం



ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న గౌరయ్య

మక్తల్: ప్రతిఒక్కరిలో జ్ఞాన దీపాలు వెలిగించాలని ఉపన్యాసకులు దేవి గౌరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ఉమామహేశ్వర ఆలయంలో ముక్కంటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భారీగా తరలివచ్చి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గౌరయ్య మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అరాచకాలు పెరిగిపోతున్నాయని వాటిని తొలగించాలంటే ప్రతిఒక్కరూ సత్యం–ధర్మం, అహింస– ప్రేమ అనే శాశ్వత దీపాలను ప్రకాశింపజేసుకుంటునే సాధనలో ఆచారాలు సార్థకమవుతాయన్నారు. పట్టణంలోని ఉమామహేశ్వర ఆలయంలో మంగళవారం కార్తీకమాసం సందర్భంగా రాత్రి ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల, కౌన్సిలర్ అర్చన, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కుర్మయ్య, వెంకటయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున్, సిద్ధరామయ్య పాల్గొన్నారు.

భక్తిమార్గంలో నడవాలి



మాట్లాడుతున్న సిద్ధలింగేశ్వర మహాస్వామి

మాగనూర్: సమాజంలోని ప్రతిఒక్కరూ భక్తి భావంతో ఉన్నప్పుడే మానవుని జన్మధన్యమవుతుందని, ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో నడవాలని నేరడుగం పంచమ సిద్ధ విరక్తి మఠం పీఠాధిపతి సిద్ధలింగేశ్వర మహాస్వామి అన్నారు. మంగళవారం నేరడుగంలో కార్తీకమాసం సందర్భంగా స్వామివారి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిద్ధలింగేశ్వరస్వామి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో నడుచుకుంటూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలన్నారు. దైవభక్తి అలవర్చుకుంటే మనిషి సన్మార్గంలో పయనిస్తాడన్నారు. ప్రతిఒక్కరూ కార్తీక మాసం దీపాలను వెలగించాలన్నారు. కార్యక్రమంలో పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సతీమణి లలితమ్మ, ట్రిడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి, బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు ఎల్లారెడ్డి, రవికుమార్, నర్సింహాగౌడ్, పీఠాధిపతులు మృగరాజేంద్ర, మహాస్వామి, చంద్రశేఖర్‌స్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, లింగప్ప శివరాజ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట: జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలని జిల్లా కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఎంఎల్‌హెచ్‌పీలతో మంగళవారం సాయంత్రం వైద్య, ఆరోగ్యశాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడారు. ధన్వాడ, మరికల్, నర్వ సబ్ సెంటర్లలో ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ ఎందుకు తక్కువ ఉన్నాయని ప్రశ్నించారు. కారణాలు చెప్పకుండా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రిలో 140 ప్రసవాలు జరిగితే వాటిలో 110సిసెక్షన్‌లే ఉన్నాయని, దీనికి కారణం ఏమిటో పరిశీలించాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. ప్రసమైన తర్వాత బాలింతలకు ఇచ్చే కిట్లు ఆన్‌లైన్ నమోదులో చాలా వ్యత్యాసం ఎందుకు ఉందని, ఏఎస్ఎం స్థాయిలో ఫాలో ఆప్ చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు మాటవినకపోతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌సీడీ, మానసిక వ్యాధిగ్రస్తులు, డెంగీ కేసుల వివరాలను మండలాలు, గ్రామాల వారికి అడిగి తెలుసుకున్నారు. కోస్గి, మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా మక్తల్ ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్యనిపుణులు ఉన్నా ఫొటోథెరపీ పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వైద్యాధికారులు చెప్పగా.. వెంటనే కావాల్సిన యంత్రాలను కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాపిడ్ రెస్పాన్స్ టీం పనితీరు గురించి తెలుసుకున్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్

జిల్లాలో కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో ఉద్యానవన, నాబార్డ్, రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే తొలిసారిగా జిల్లాలో కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని సూచించారు. అంతకుముందు ఉద్యానవన అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఉద్యాన ఉత్పత్తిదారుల సంఘం తరపున రైతులు బృందంగా ఏర్పడి పండ్ల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీ ఇస్తుందని, రైతుల భాగస్వామ్యంతోపాటు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్,నాబార్డ్ అధికారి నిఖిల్ పాల్గొన్నారు.

రైతులకు నోటీసుల జారీ

సాక్షి ఎఫెక్ట్..



రైతులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు

మాగనూర్: మండల పరిధిలోని వర్కూర్ గ్రామ పరిధిలోని కొందరు రైతులు పంట నూర్పిళ్లకు నిప్పుపెట్టి హరితహారం మొక్కలను తగలబెట్టారు. దీంతో మంగళవారం 'సాక్షి' దినపత్రికలో హరితహారం మొక్కలకు నిప్పు అనే వార్త ప్రచురితమైంది. ఉన్నతాధికారులు స్థానిక అధికారులను వివరణ కోరగా హుటాహుటిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఫీల్డ్‌అసిస్టెంట్ తాయప్పలు మొక్కలకు నిప్పుపెట్టిన ప్రాంతాన్ని పరిశీలించి రైతులకు నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహార మొక్కలను ఎవరైనా ధ్వంసంచేసిన, నిప్పుపెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పేట ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని మూల హనుమాన్ ఆలయంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. అమవాస్యను పురస్కరించుకుని మంగళవారం స్వామివారికి అభిషేకం, అర్చన, హారతి తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

నర్వ: కార్తిక అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పంచామృతభిషేకం, బిల్వాష్టకం, లింగాష్టకం, నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తిక దీపారాధన చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు అందించారు. కార్యక్రమంలో అర్చకులు సిద్దయ్య, నాగస్వామి, ప్రవీణ్ కుమార్, నర్సింహాయ్య పాల్గొన్నారు.

ధన్వాడ: కార్తిక అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని మంగళవారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ పెద్దలు కిష్టయ్య, లక్ష్మయ్య, అనంతయ్య, నారాయణ, సత్యనారాయణ, నర్సింహులు పాల్గొన్నారు.

షీటీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి

నారాయణపేట రూరల్: మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కల్గి ఉండాలని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. మంగళవారం కొత్త బస్టాండ్ ఆవరణలో అవగాహన నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 7901022492కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్, టీచర్లు, షీటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు కళాజాత బృందం ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్, కళాశాలలో మంగళవారం మాట్లాడి అవగాహన కల్పించారు. అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైన అనుమానం వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 193కుగాని డయల్ 100, 112లకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

దామరగిద్ద: యాసంగిలో సాగుచేసిన వేరుశనగపంట శాఖీయ దశ నుంచి కాయపట్టే దశలో ఉందని ప్రస్తుతం వేరుశనగ పంటను ఆశిస్తున్న లద్దెపురుగు, తిక్కాకుమచ్చ తెగులు, తుప్పు తెగులు, మొదలు కుళ్లుతెలుగు నివారణకు రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సందీప్‌కుమార్ తెలిపారు. లద్దెపురుగు నివారణకు ఎకరాలకు పది నుంచి 12పక్షిస్తావరాలను ఏర్పాటు చేయాలని, ఎకరాలకు నాల్గు లింగాకర్షక బుట్టలను ఏర్పాటుచేసి పురుగు ఉధ్రితిని అరికట్టవచ్చన్నారు. ఎదిగిన లార్వాల (పురుగుల)నివారణకు నొవాల్యురాన్, ఫ్లూబెండమైడ్, బెంజోయెట్, క్లోరాంతనిలిప్రోల్ తగు మోదాతులో పిచికారి చేయాలని సూచించారు. రైతులు సలహాలకోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.